# Victory reign @ 91

## విజయ ప్రస్థానం @ 91

★ దేశంలోనే అగ్రగామిగా నిలిచిన విశాఖ పోర్టు

★ సరకు రవాణాలో సరికొత్త రికార్డులు

ఈనాడు-విశాఖపట్నం

విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ) సరకు రవాణాలో దూసుకుపోతోంది. 1933 అక్టోబర్ 7న తీరంలో మూడు బెర్తులతో ప్రారంభమైన పోర్టు... ప్రస్తుతం 23 ఇన్నర్, ఔటర్ బెర్తులతో 132 దేశాలకు సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ దేశంలోనే అగ్రగామి పోర్టుల్లో ఒకటిగా నిలిచింది. వేగంగా అభివృద్ధి చెందుతూ ఏడాదికి 81.09 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గోను రవాణా చేసే స్థాయికి ఎదిగింది. 91 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 8, 9 తేదీల్లో పోర్టు ఉద్యోగులతో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

★ గత ఆర్థిక సంవత్సరం రూ.17,983 కోట్ల విలువ చేసే 3.14 లక్షల టన్నుల సముద్ర ఉత్పత్తులను రవాణా చేసి విశాఖ పోర్టు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. సముద్ర ఉత్పత్తులు ఎగుమతిలో వనామీ రొయ్యలు ప్రధాన పాత్ర పోషించాయి.

**రెండు అంతర్జాతీయ ర్యాంకులు:** ప్రపంచ బ్యాంకు నిర్వహించిన కంటైనర్ పోర్టు పనితీరులో పోర్టు 20వ స్థానం, కంటైనర్ పోర్టు 19వ స్థానంలో నిలిచి రెండు అంతర్జాతీయ ర్యాంకులు దక్కించుకుంది. కంటైనర్ పోర్టు పనితీరులో 102 స్థానాలు ఎగబాకి ఏకంగా 19వ స్థానానికి చేరుకోవడం గమనార్హం.

నాడు



బెర్తుల వద్ద తొలి రోజుల్లో రవాణాకు వాడిన ఎడ్ల బండ్లు



విశాఖ పోర్టుకు వచ్చిన మొదటి కార్గో నౌక ఎస్ఎస్ జలదుర్గ

నేడు



ప్రస్తుతం పోర్టు బెర్తుల వద్ద కాంతులు

| సరకు (కార్గో)రవాణా... మిలియన్ మెట్రిక్ టన్నులు | |
|---|---|
| 2019-20 : | 72.72 |
| 2020-21 : | 69.84 |
| 2021-22 : | 69.03 |
| 2022-23 : | 73.75 |
| 2023-24 : | 81.09 |

**మాంగనీస్ దిగుమతిలో రికార్డు:** 2024 మేలో 17 నౌకల ద్వారా 4.37లక్షల మెట్రిక్ టన్నుల మాంగనీస్ దిగుమతి చేసుకోవడం రికార్డు కాగా... జులైలో 15 నౌకల ద్వారా 5.66 లక్షల టన్నుల మాంగనీస్ దిగుమతి చేసి ఆ రికార్డు తిరగరాసింది. ఈ ఏడాది జులై 25న న్యూకాసిల్ మాక్స్ లైన్ స్థాయి ఎంవీ హహైన్ భారీ నౌక 1,99,900 మెట్రిక్ టన్నుల మాంగనీస్‌తో విశాఖ పోర్టుకు చేరుకుంది. ఓడరేవుకు ఇప్పటి వరకు సరకుతో వచ్చిన అతిపెద్ద భారీ నౌక ఇదే.

**వంద రోజుల ప్రణాళికలో:** పునరుత్పాదక శక్తి (సోలార్) వినియోగంలో దేశంలోని ఇతర మేజర్ పోర్టులతో పోల్చితే విశాఖ మొదటి స్థానంలో నిలిచింది. సీఎన్‌జీ ఆధారిత బస్సులు, స్వీపింగ్ యంత్రాలు, అగ్నిమాపక వాహనాలు ఉపయోగిస్తున్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా విశాఖ పరిధిలో ఒక మిలియన్ మొక్కలు నాటేందుకు అడుగులు వేస్తున్నారు. రూ. 19.69కోట్లతో డబ్ల్యూక్యూ జంక్షన్ నుంచి ఎస్సార్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పూర్తి చేశారు. రూ.21 కోట్లతో ఈక్యూ-1 టెర్మినల్ వద్ద టీకేఎం ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి చేశారు. కార్యాచరణలో మూడు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఏటా సరకు రవాణాలో 90 మిలియన్ మెట్రిక్ టన్నుల లక్ష్యంగా పెట్టుకున్నట్లు పోర్టు ఛైర్మన్ అంగముత్తు తెలిపారు.

# VPA begins sunken wreck removal at fishing harbour

Exercise taken up to control marine pollution, upgrade and modernise harbour, say port authorities; six fishing trawlers and 11 fishing boats identified till now; works, estimated to cost around ₹1.2 crore, are expected to be completed by Dec.

**V. Kamalakara Rao**
VISAKHAPATNAM

The Visakhapatnam Port Authority (VPA) has started removing the sunken fishing trawlers, fishing boats, and other oxidised scrap accumulated on the seabed at various jetties at the Visakhapatnam Fishing Harbour.

This is a part of VPA's efforts to control marine pollution and the upgradation and modernisation of the harbour, say the officials.

### 10 meters deep

The fishing trawlers and boats were sunk more than 10 meters deep several decades ago.

With the help of the local fishermen, VPA officials have identified around six fishing trawlers and 11 fishing boats till now.



**Debris clean-up:** Workers cutting the parts of the drowned fishing vessels retrieved at Visakhapatnam Fishing Harbour on Monday. K.R. DEEPAK

These boats have been obstructing the anchoring of the boats at the jetties and creating navigation and safety issues.

The estimated cost of the scrap removal works is around ₹1.2 crore, and they are expected to be completed by December 2024, said VPA authorities.

The sunken scrap removal exercise also includes underground videography and deployment of tools to locate and salvage sunken boats.

It also involves removal of debris using high-efficiency generators and compressors.

### 'Highly sensitive task'

VPA Secretary T. Venu Gopal has said that the port has undertaken the task despite being highly sensitive, dangerous and challenging.

"Safety and security are VPA's top priority while executing these exercises. The entire work will be completed by December 2024.

The port took up this task for the safety and welfare of the fishermen and also to control the marine pollution," he told *The Hindu*.